ఎబి వాజ్ పాయ్ వర్ధంతి సందర్భంగా రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసిన బిజెపి శ్రేణులు

తొర్రూర్ ఆగష్టు 16 వాయిస్ టూడే: ఈ రోజు తొర్రూర్ పట్టణం లో మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భం గా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో రోగుల కు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా బిజెపి పాలకుర్తి నియోజక వర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ.,మాజీ ప్రధాని,భారత రత్న, పద్మ విభూషణ్,ఉత్తమ పార్లమెంటేరియన్,నవ భారత నిర్మాత,వ్యాఖ్యాత,సుకవి, రచయిత,పార్టీ ల కు అతీతం గా భారతీయుల మనస్సు లు గెలిచిన మహ నీయుడు అటల్ బిహారీ వాజపేయి అని,స్వర్ణ చతుర్భుజి తో లక్షలాది కిలోమీటర్ ల రహదారుల కు అంకురార్పణ చేసిన, మహోన్నత వ్యక్తి అని,సర్వ శిక్ష అభియాన్ తో విద్యా రంగం లో చెరగని ముద్ర వేసిన మహా నేత వాజ్ పేయి అని కొని యాడారు.గ్రామాల లో గ్రామీణ సధక్ యోజన పథకం కింద ధేశం లో అన్ని ప్రాంతాల లోను రోడ్లు రహదారు లు నిర్మాణం చేశారని,మన ధేశం లో టెలీ కమ్యూనికేషన్ రంగం లో విప్లవాత్మక మార్పుల కు శ్రీకారం చుట్టి ఇంటర్నెట్,సెల్ ఫోన్ ను పరిచయం చేసింది వాజ్ పాయ్ అని తెలియ చేశారు.పోఖ్రాన్ లో అణు పరీక్ష లు చేపట్టి భారత శాస్త్ర వేత్తలు సత్తా ను ప్రపంచాని కి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి వాజ్ పాయ్ అని,తెలియ చేశారు.బిజెపి పార్టీ వ్యవ స్థాపక అధ్యక్షుడు గా అద్వానీ,జోషి,మోడీ వంటి అనేక మంది నేతల ను తయారు చేసిన వాజ్ పాయ్, రాజకీయ భీష్ముని గా అభి వర్ణించే వాజపేయ్ వేలాది మంది ముందు,పార్లమెంట్ లోను కవితాత్మకం గా,జన రంజకంగా, పలు విషయాలు ప్రస్తావిస్తూ ప్రసంగించే వారిని తెలియ చేశారు.బ్రహ్మచారి గా ఉండి పోయిన బిజెపి కుర వృద్ధుడు,మంచి కవి గాను కీర్తి సంపాదించారని,తన రచనల తో,భారతీయు ల మనస్సు ను గెలిచిన జన నేత,ఆజన్మాంతం దేశ సేవకై పరితపించిన వాజపేయి వర్ధంతి సందర్భం గా బిజెపి ఆధ్వర్యం లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది,అని తెలియ చేశారు.కార్యక్రమం లో బిజెపి,బిజెవైఎం రాష్ట్ర,జిల్లా, మండల,శక్తి కేంద్రం ఇంచార్జ్ లు వివిధ మోర్చా ల బాధ్యులు,బూత్ కమిటీ అధ్యక్షుడు పల్లె కుమార్,సినీ నటుడు కిన్నెర యాదగిరి,గుండా సురేష్,కొండ యాకన్నగౌడ్,పైండ్ల రాజేష్,కె.యాకన్న,గడల.శేఖర్,కాగు.నవీన్,రాయపురం.రాజ కుమార్,ఫలపతిరాజ్,నూకల.నవీన్,శీలం.శ్రీనాథ్,విజయ్,కు మార్,పప్పుశెట్టి.సంతోష్,కుమ్మరికుంట్ల.శివ,శ్రీనివాస్,చారి,నా గష్,సాయి,శ్రీనివాస్,భాస్కరచారి,తదితరులు పాల్గొన్నారు.

డెంగీ నియంత్రణపై దృష్టి సారించాలి: కర్ణన్

ఖమ్మం వైద్యవిభాగం: జిల్లాలో డెంగీ నియంత్రణపై దృష్టి సారించాలని వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. శాఖ పనితీరు, తరుణ వ్యాధులు, డెంగీ నివారణ చర్యలపై కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి శుక్రవారం ఖమ్మం ఐడీవోసీలో సమీక్ష సమావేశం నిర్వహించారు. కర్ణన్ మాట్లాడుతూ పల్లె, పట్టణం తేడా లేకుండా డెంగీ కేసులు నమోదవుతున్నాయని, స్థానిక సంస్థల సమన్వయంతో డ్రైడే కార్యక్రమాన్ని విస్తృతం చేయాలన్నారు. ఫీవర్ సర్వే విధిగా కొనసాగాలని సూచించారు. బృందాలుగా గృహ సందర్శన చేస్తూ ప్రజల్లో అవగాహన పెంపొందిచాలని, నీటి నిల్వలు, యాంటీ లార్వా ఆపరేషన్ కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. రాబోయే మూడు నెలలు మరింత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సర్వజనాసుపత్రిలో డెంగీ బాధితులకు ప్రత్యేక వార్డు ఏర్పాటుచేసి చికిత్సలు అందించాలన్నారు. వార్డులో 24గంటలు వైద్యాధికారి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

టీహబ్ పరిశీలన..

అంతకు ముందు సర్వజనాసుపత్రిలోని టీహబ్, రేడియాలజీ ల్యాబ్‌ను కర్ణన్ సందర్శించారు. రక్త నమూనాల సేకరణ, రిజిస్టర్ విధానం, నివేదికల పంపిణీ తదితర అంశాలపై సిబ్బందిని ప్రశ్నించారు. టెక్నీషియన్లు ఎంత మంది ఉన్నారు? పరీక్షలు ఎలా చేస్తున్నారు? డెంగీ పాజిటివ్‌లు ఎన్ని వస్తున్నాయనే వివరాలడిగి తెలుసుకున్నారు. రేడియాలజీ ల్యాబ్‌లో మామోగ్రామ్ పరీక్షల తీరును పరిశీలించారు. అవసరమైన సంఖ్యలో టెక్నీషియన్లు, నిపుణులను నియమించుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వరరావు, సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్.కిరణ్‌కుమార్‌ను ఆదేశించారు. ఎంసీహెచ్ సమీపంలో మురుగు నీటి నిల్వలపై అసహనం వ్యక్తం చేశారు. శిక్షణ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డీఎంహెచ్‌వో డాక్టర్ మాలతి, ఆర్ఎంవోలు డాక్టర్ కళావతిబాయి, డాక్టర్ రాంబాబు, డాక్టర్ వినాయక్‌రాథోడ్, టీహబ్ మేనేజర్ బిందు, నర్సింగ్ సూపరింటెండెంట్ ఇందిర పాల్గొన్నారు.

కొత్త బొగ్గు బ్లాకులను పొందేందుకు కృషి

మణుగూరు పట్టణం: కోల్ ఇండియా, ప్రైవేటు కంపెనీల నుంచి ఎదురయ్యే గట్టి పోటీని ఎదుర్కొనేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కొత్త బొగ్గు బ్లాకులను పొందేందుకు కృషి చేస్తున్నట్లు సింగరేణి సీఎండీ బలరాం తెలిపారు. మణుగూరు ఏరియాలో గురువారం రాత్రి, శుక్రవారం సీఎండీ పర్యటించారు. మణుగూరు ఓసీ, ఓసీ-2 గనులను, సింగరేణి పాఠశాలను సందర్శించారు. ఓసీ-2 గనిలో సీఎండీ కార్మికులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు అల్పాహారంలో పూరి, మధ్యాహ్న భోజనంలో పెరుగన్నం కావాలని కోరారు. స్పందించిన సీఎండీ కార్మికులు కోరిన విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుతం ఉత్పత్తి సంవత్సరంలో ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌తోపాటు, కొత్తగూడెం వీకే గని, ఇల్లెందులోని రొంపేడు ఓసీ, బెల్లంపల్లిలోని గొల్లేటి ఓసీ గనులను ప్రారంభించుకొని అధికోత్పత్తి దిశగా అడుగులు వేస్తున్నట్లు ప్రకటించారు. 250 మెగావాట్లగా ఉన్న సౌర విద్యుదుత్పత్తి కేంద్రాలను 1,000 మెగావాట్లకు చేరేలా ఆలోచిస్తున్నామన్నారు. ఇతర రాష్ట్రాల్లో కూడా సౌర విద్యుదుత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నామన్నారు. 72 మిలియన్ టన్నుల నిర్దేశిత బొగ్గు ఉత్పత్తిని సాధించాలంటే ప్రతి ఒక్కరు రోజుకి 8 గంటలు పనిచేయటంతో పాటు, భారీ యంత్రాల వినియోగాన్ని రోజుకి 18 గంటలు పెంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగులకు రావాల్సిన లాభాల్లో వాటా, దీపావళి బోనస్, ఆర్థిక ప్రయోజనాలు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి సకాలంలో అందిస్తామన్నారు. ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఉద్యోగి కృషి చేయాలన్నారు. సింగరేణి పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి సీబీఎస్ఈ పాఠాలను బోధించాలని అధికారులను ఆదేశించారు. బంగ్లాస్ ఏరియాలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో డైరెక్టర్(పీఅండ్‌పీ) వెంకటేశ్వరరెడ్డి, జీఎం దుర్గం రామచందర్, వెంకటేశ్వర్లు, లక్ష్మీపతిగౌడ్, వీరభద్రరావు, శ్యామ్‌సుందర్, శ్రీనివాస్, రమేశ్, రాంబాబు, వీరభద్రుడు, సురేశ్, రాంగోపాల్, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆస్పత్రులు బాధ్యతగా వ్యవహరించాలి

ఆసుపత్రిలో చార్జీల వివరాలను కనిపించే విధంగా ప్రదర్శించాలి

రాపిడ్ రెస్పాన్స్ టీం ద తగిన చర్యలు తీసుకోవాలి

ఆరోగ్యశ్రీ చికిత్సలను ఇబ్బంది లేకుండా అందించాలి

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: సీజనల్ వ్యాధుల చికిత్సలో ప్రైవేట్ ఆస్పత్రులు బాధ్యతగా వ్యవహరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశానుసారం సీజనల్ వ్యాధులపై జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణలో ప్రైవేటు ఆసుపత్రులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు జ్వరాలతో వచ్చిన వారికి రాపిడ్ కిట్ ద్వారా డెంగ్యూ పాజిటివ్ వచ్చినట్లయితే దానిని నిర్ధారణ చేసుకోవడానికి ఎంజీఎం లేదా టి- డయాగ్నస్టిక్ హబ్ లలో ఎలీషా పరీక్షకు పంపించాలన్నారు. ఒకవేళ ప్రైవేట్ ఆస్పత్రులలో ఎలిసా పరీక్ష అందుబాటులో ఉన్నట్లయితే అక్కడే పరీక్షించి వివరాలను తెలియజేయాలన్నారు. రోగులు డెంగ్యూ పాజిటివ్ అనగానే భయానికి లోను అవకుండా వారికి తగిన ధైర్యాన్ని కల్పించాలని కోరారు. అన్ని ప్రైవేట్ ఆస్పత్రిలో పరీక్షల చార్జీలు, బెడ్ చార్జీలు, మందుల ఖరీదు ఎంత అవుతుందనేది ఆసుపత్రులలో చేరే ముందే పేషెంట్స్ కు తెలియజేయాలని తెలిపారు. అలాగే చట్ట ప్రకారం అన్ని చార్జీలు వివరాలను అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని ఆదేశించారు. తప్పనిసరి పరిస్థితులలో మాత్రమే వారిని ఆసుపత్రిలో చేర్చుకోవాలని, ఆసుపత్రిలో చేరటం భారంగా పరిగణించకూడదని అన్నారు. డెంగ్యూ, మలేరియా ఇతర వ్యాధుల వివరాలను ప్రతిరోజు నిర్ణీత ప్రొఫార్మాలో తప్పనిసరిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రైవేట్ ఆసుపత్రులకు ఉందన్నారు. పాజిటివ్ కేసుల వివరాలను అన్నింటిని పూర్తి చిరునామాతో తెలియజేస్తే పంచాయతీ, మున్సిపల్ మరియు ఆరోగ్యశాఖ వారు ఆ ప్రాంతాల్లో తగిన చర్యలు తీసుకుంటారని అన్నారు. ప్లేట్‌లెట్ మార్గదర్శకాల ప్రకారం పేషెంట్స్ కు అందించాలని అన్నారు.

ఆసుపత్రులలో అందిస్తున్న సేవలు పై ఫిర్యాదులు అందినట్లయితే జిల్లా రాపిడ్ రెస్పాన్స్ టీం వాటిపై విచారించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులలో గుర్తింపు పొందిన చికిత్సలను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించాలని.. ఇవి పూర్తిగా ఎలాంటి నగదు చెల్లింపులు లేనటువంటివని పేషంట్లకు ఇబ్బంది కలిగించొద్దని, వారు డిశ్చార్జ్ అయ్యేంతవరకు ఎలాంటి అదనపు చెల్లింపులు వసూలు చేయవద్దని ప్రైవేట్ ఆసుపత్రులను కోరారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్.ఓ డాక్టర్ లలితాదేవి, అదనపు డిఎం అండ్ హెచ్ఓ మదన్ మోహన్ రావు, ఐఎంఏ ప్రతినిధి డాక్టర్ రాకేష్ రెడ్డి, డాక్టర్ బింగి శ్రీనివాస్, పరకాల ఆస్పత్రి సూపరిండెంట్ గౌతమ్ చౌహాన్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీల ప్రమాణస్వీకారనికి హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- శాసనమండలిలో నూతన సభ్యులుగా నియామకమైన ప్రొ. కోదండరాం,ఆమేర్ అలీఖాన్ లప్రమాణ స్వీకారానికి ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

కుట్టుమిషన్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లా,ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని వైఎన్ఎస్ ఫంక్షన్ హాల్లో మథర్ ఎడ్యుకేషన్, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ బొజ్జ సంధ్య రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆలేరు,భువనగిరి, జనగామ నియోజకవర్గాల పరిధిలోని కుట్టుమిషన్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ మహిళ సాధికారత సాధించినప్పుడే సమాజంలో నిజమైన అభివృద్ధి జరుగుతందన్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుంటే,వాళ్ళ పిల్లలని గొప్పగా చదివించి,కుటుంబానికి ఆసరా గా ఉంటరాన్నారు. అందుకే మన ప్రజాప్రభుత్వం మహిళలకు పథకాలల్లో పెద్దపీఠవేసిందన్నారు. గృహలక్ష్మి, మహలక్ష్మి వంటి పథకాల ద్వారా మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. బొజ్జ సంధ్య రెడ్డి తన బాధ్యతతో, ఎంతో మంది కుటుంబాలకు ఇలాంటి శిక్షణ కార్యవమాల ద్వారా వెలుగులు నింపుతుందన్నారు.శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం ఇంత మంది మహాలక్ష్మిలను కలవటం చాలా సంతోషంగా ఉందన్నారు,అలాగే ప్రతి ఆడబిడ్డకు రాఖీ పండుగ శు భాకాంక్షలు తెలిపారు.

దుగ్యాల సేవలు చిరస్మరణీయం..

ఘనంగా 61 వ జయంతి

వెల్తూరి మల్లేష్ ఆధ్వర్యంలో మహా అన్నధానం

తొర్రూర్ ఆగష్టు 16 వాయిస్ టూడే: పాలకుర్తి మాజీ ఎంఎల్ఎ దుగ్యాల శ్రీనివాసరావు పాలకుర్తి (పాత చెన్నూర్) నియోజక వర్గాని కి చేసిన సేవ లు చిరస్మరణీయమని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవ స్థాపకుడు వెల్తూరి మల్లేష్ తెలియ చేశారు.మాజీ ఎంఎల్ఎ దుగ్యాల శ్రీనివాసరావు 61 వ జయంతి ని పురస్కరించు కొని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవ స్థాపకుడు వెల్తూరి మల్లేష్ ఆధ్వర్యం లో శు క్రవారం పట్టణ కేంద్రం లోని విశ్రాంతి భవనం లో వేడుక లు నిర్వహించారు.61 వ జయంతి వేడుక లో భాగం గా మహా అన్న దాన కార్యక్రమం చే పట్టారు.ఈ సందర్భం గా వెల్తూరి మల్లేష్ మాట్లాడుతూ.,బిఏ,ఎంఎస్ చదివిన దుగ్యాల శ్రీనివాసరావు తొలినాళ్ల లో వైద్యుడి గా సేవ లు అందించారని,తదనంతరం రాజకీయాల లో అడుగిడి పంథిని పిఎసిఎస్ చైర్మన్ గా రాజకీయాల లో తొలి అడుగు వేశారన్నారు.2004 లో చెన్నూర్-నియోజక వర్గ (ప్రస్తుత పాలకుర్తి)-శాసన సభ్యుడి గా 13 రోజుల లోనే అఖండ మెజారిటీ తో గెలుపొంది కొత్త చరిత్ర లిఖించాడన్నారు.పాలకుర్తి నియోజక వర్గం లో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల గుండెల లో నిలిచాడని తెలియ చేశారు.తొర్రూర్ ప్రాంతం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల,జూనియర్ సివిల్ కోర్టు,గిరిజన తండాల కు,మారు మూల గ్రామాల కు రహదారుల ఏర్పాటు,వందల కోట్ల తో అనేక అభివృద్ధి పనులు చే పట్టిన ఘనత దుగ్యాల కే దక్కిందన్నారు.ప్రజా నాయకుడు మృతి చెందిన ఆయన చేసిన సేవ లు ప్రజల గుండెల లో చిర స్థాయి గా నిలిచి పోయాయని తెలియ చేశారు.దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో సేవా కార్యక్రమాల పరంపర కొన సాగిస్తామని తెలియ చేశారు. కార్యక్రమం లో దుగ్యాల ట్రస్ట్ సభ్యులు-వల్లపు. రాజు, మిట్టకోలన్. లక్ష్మణ్, ఇట్టే.సోమిరెడ్డి, అశోక్,రెడ్డి, శ్రీనివాస్,రాజు,తదితరులు,పాల్గొన్నారు.